RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 03 గురువారం సంపుటి : 29 సంచిక : 77



2 లో

## భైరవకోన లో జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేక పూజలు

# అడగకుండానే కనిగిరికి వరమిచ్చిన మంత్రి లోకేష్

- ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గరోజు ఇది
- 10 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం
- దివాకరపల్లి సభలో మంత్రులు డోలా.. గొట్టిపాటి



అగ్ని న్యూస్,కనిగిరి (ఏప్రిల్ 2):

ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని దివాకరపల్లి సభలో పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ అనంతరం ఏర్పాటు చేసిన సభలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో పరిశ్రమల సాధనలో కృషిచేసిన మంత్రి నారా లోకేష్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్ కు, రిలయన్స్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇదని, రిలయల్స్ తన మొదటి సీబీజీ ప్లాంట్ ను ప్రకాశం జిల్లాలో స్థాపించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఇందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ మరువలేనిదన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఇది సాధ్యమైందని,20 లక్షల ఉద్యోగాల కల్పనను కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేసిందని, నేడు అనేకమంది పారిశ్రామికవేత్తలు ఏపీవైపు చూస్తున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషే కారణమన్నారు. ఇప్పటికే 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని, సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తున్నామన, రెండొందల పెన్షన్ ను రూ.2వేలు చేశామన్నారు.జగన్ మోహన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, నేడు పెన్షన్ రూ.4వేలు చేయడం జరిగిందని, త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ రానుందని అంతే కాక ఎస్సీ వర్గీకరణ పూర్తిచేసి ఈ నెలలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. దీపం-2 పథకం ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నామని,విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తాం అని ఈసందర్భంగా ఆయన తెలిపారు.ప్రకాశం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోందనీ, పేదల సేవలో ముఖ్యమంత్రి ఉన్నారని ఇంటి నిర్మాణానికి నిధులు ఇస్తున్నామని, గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు కూడా సాయం పెంచడం జరిగిందని అన్నారు.విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని పెన్షన్ లను ఇస్తున్నామని, ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చుపెడుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు.ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి, ఉచిత ఇసుకను అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ మే నెలలో అందజేస్తామని, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారన్నారు. మారుమూల ప్రాంతమైన కనిగిరికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్ తీసుకువచ్చారని, డీఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాలు కల్పించడం జరుగుతోందని తెలిపారు. గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోందన్నారు. తద్వార గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. నిరుపయోగ భూమిని ఉపయోగంలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ..కనిగిరి ప్రాంతంలో సీబీజీ ప్లాంట్ ను పెట్టాలని రిలయన్స్ సంస్థను మంత్రి లోకేష్ కోరారు.అడక్కుండానే మాకు వరం ఇచ్చారు. లోకేష్ కాబోయే ముఖ్యమంత్రి. ఇలాంటి సంబరం చేసుకుంటామని ఊహించలేదు. యువగళం పాదయాత్రలో ప్రజలు విశేష ఆదరణ చూపారు. దానిని గుర్తుపెట్టుకుని సీబీజీ ప్లాంట్ ను మా ప్రాంతానికి తీసుకు వచ్చినందుకు ధన్యవాదాలు. రిలయన్స్ వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ వెనుకబడిన ప్రాంతాన్ని

2 లో

## అన్నా క్యాంటీన్ కు నిధులు మంజూరు

- మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మీ



అగ్ని న్యూస్,దర్శి (ఏప్రిల్ 2): కనిగిరి నియోజకవర్గం లోని దివాకరపల్లి లో బుధవారం జరిగిన సి బి జి ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

2 లో

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో సేవా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే అన్నా పిలుపు





- పార్టీ నాయకులతో 'అన్నా' సన్నాహక సమావేశం...

2 లో

## భైరవకోన లో జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేక పూజలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,సియస్ పురం(ఏప్రిల్ 2): ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోన లో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ దామోదర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆయన భైరవకోననుసందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా జలపాతాన్ని వీక్షించారు. అనంతరం త్రిముఖ దుర్గా అమ్మవారిని, కాలభైరవ స్వామిని, శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారులు వారికి ప్రత్యేక స్వాగతం పలికి పూజలతో పాటు అభిషేకాలు చేయించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. కనిగిరి డిఎస్పి సాయిఈశ్వర్ పామూరు సిఐ భీమా నాయక్, స్థానిక ఎస్సై సుమన్,ఆలయ సిబ్బంది తదితరులు ఈ పూజలలో పాల్గొన్నారు.

## అడగకుండానే కనిగిరికి వరమిచ్చిన మంత్రి లోకేష్

మొదటి పేజి తరువాయి

గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నా.రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉంది. ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోంది. ఏపీ ఉజ్వల భవిష్యత్ కోసం మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. గ్యాస్ ఉత్పత్తి కోసం కాకినాడలో ఇటీవల రిలయన్స్ సంస్థ రూ.40వేల కోట్ల పెట్టుబడి పెట్టడం జరిగింది. దేశ ఇంధన భద్రత కోసం సీబీజీ ప్లాంట్ల నిర్మాణం మరో ముందడుగు. ఏపీ వ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను నెలకొల్పుతాం. రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠి మాట్లాడుతూ.. ఇది మనందరం గర్వించాల్సిన విషయం.బయో ఫ్యూయల్ ఎకానమీలో ఇదొక మైలురాయిగా నిలుస్తుంది. గత పదేళ్లలోబయో ఫ్యూయల్ మార్కెట్ శరవేగంగా వృద్ధి చెందుతోంది. ఇప్పుడు 25 లక్షల కోట్లకు చేరుకుంది. గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టడం పెట్టడం జరుగుతోంది. ఏపీలో పారిశ్రామిక అనుకూల వాతవారణం ఉంది. వచ్చే 2 ఏళ్లలో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు.

## అన్నా క్యాంటీన్ కు నిధులు మంజూరు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా దర్శి లో అన్నా క్యాంటీన్ కు 61 లక్షలు నిధులు మంజూరు చేస్తూ నగర కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయడం పట్ల డాక్టర్ లక్ష్మి లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ మేరకు అన్న క్యాంటీన్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.అదేవిధంగా దర్శి నియోజకవర్గం కురిచేడు ప్రాంతంలో సిపిజి ప్లాంట్ ను కూడా మంజూరు చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి నారా లోకేష్ ను,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కోరగా అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు లోకేష్ ఇస్తున్న సంపూర్ణ సహకారానికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో సేవా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే అన్నా పిలుపు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 2): పశ్చిమ ప్రాంతంలో పౌరాణిక,చారిత్రక నేపథ్యం కలిగిన దేవస్థానం,ఇక్కడి ప్రజల ఆరాధ్యదైవం మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిబ్రహ్మోత్సవాలు ఈ నెల 12నుంచి వైభవంగా జరుగనున్నాయి.ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలో ఉత్సవాల్లో భాగంగా వైఎస్సార్సీపీ తరపున సేవా కార్యక్రమాల నిర్వహణకు వీలుగా పార్టీ కార్యాలయంలో నాయకులతో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పార్టీ నాయకులు,కార్యకర్తలు క్రమశిక్షణతో, స్వామి వారి పట్ల భక్తిశ్రద్ధలతో,భక్తులు, ఉత్సవాలకు హాజరయ్యే ప్రజానీకానికిసేవలు అందించే పనిలో నిమగ్నం కావాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీటీసీ నారు బాపన్ రెడ్డి,శ్రీశైల దేవస్థానం మాజీ ధర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, మాజీ ఎయంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, వాల్మీకి కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య,బట్టగిరి తిరుపతి రెడ్డి, గుంటక చెన్నారెడ్డి,మార్కాపురం టౌన్,మార్కాపురం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా ప్రమాణస్వీకారం చేసిన సోము వీర్రాజు ని అభినందించిన డాక్టర్ ఏలూరి



(అగ్ని ప్రతినిధి, విజయవాడ) ఎమ్మెల్సీ గా ప్రమాణస్వీకారం చేసిన బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు సోము వీర్రాజు ని విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం నందు కలిసి బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సౌమ్యుడు, ముందుచూపు కలిగిన సోము వీర్రాజు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయి.. ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

## 11 వ తేదీ లోపు దరఖాస్తు ఫారాలను అందజేయాలి



– ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఏప్రిల్ 2): మండలం లోని రాజంపల్లి కేంద్రీయ విద్యాలయం నందు 2025-26 విద్యా సంవత్సరానికి గాను రెండవ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న తరగతుల కి రిజిస్ట్రేషన్ ఈనెల 11 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు (ఆఫ్ లైన్ మూడ్ లో) ఉంటుంది అని కేంద్రీయవిద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ తెలిపారు.రిజిస్ట్రేషన్ ఫారాలను విద్యాలయ వెబ్ సైట్ నుండి లేదా విద్యాలయ నిలయం నందు పొందగలరని, పూర్తి చేసిన రిజిస్ట్రేషన్ ఫారాలను అన్ని పని దినాలలో కేంద్రీయ విద్యాలయ రాజంపల్లినందు తప్పనిసరిగా 11 వ తేదీ సాయంత్రం 4 లోపు సమర్పించాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ ఒక ప్రకటనలోతెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నూతన మార్కెట్ యార్డు చైర్మన్ ను సన్మానించిన ఆర్య వైశ్యులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 2): పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గా కూటమి ప్రభుత్వం ప్రకటించిన బైలడుగు బాలయ్య ను కొప్పు వారి బజార్ జయ కృష్ణా ఎంటర్ ప్రైజెస్ షాప్ నందు శాలువాతో , పూలమాల వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, 6 వ వార్డ్ కౌన్సిలర్ భర్త గర్రే సుబ్బారావు, సూరె రామచంద్రుడు,చీతిరాల రవి, మునగనూరి సత్యనారాయణ, శివపురము మురళి, కొత్త నాగేశ్వర రావు, కాకుమాను శ్రీనివాసులు, గర్రె పుల్లయ్య,కొప్పరపు నాగేశ్వర రావు, గర్రె సత్యనారాయణ, మొదాల మల్లికార్జున, గాథంశెట్టి సుబ్బారావు,సూరే నాగేశ్వర రావు, ఆరవీటి చంద్ర శేఖర్, మిరియాల రమేష్, నూకల శ్రీనివాసులు, గర్రె వెంకటేశ్వర్లు, కొల్లి రంగనాయకులు, చీతిరాల రామాంజనేయులు, ముప్పురి వెంకటేశ్వర్లు , గర్రె శ్రీధర్, కొప్పరపు వేంకటేశ్వర్లు, రమణ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొని నూతన మార్కెట్ యార్డు చైర్మన్ కు అభినందనలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బైలడుగు బాలయ్య మాట్లాడుతూ నామీద నమ్మకము తో నాకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని ఈ అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబు నాయుడు కు,ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి ధన్య వాదాలు తెలిపారు.

## యాదవ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన పి ఎల్ పి యాదవ్



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 2): విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అఖిల భారత యాదవ మహా సంఘం, మిగతా యాదవ సంఘాల ప్రతినిధుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా తిరుపతి జిల్లా నుండి నరసింహ యాదవ్,డైరెక్టర్ గా కర్నూలు జిల్లా నుండి తూటిచెర్ల వెంకటేశ్వర్లు యాదవ్, మిగతా డైరెక్టర్లందరికీ పి ఎల్ పి యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.నూతన యాదవ కార్పొరేషన్ సభ్యులందరూ ఆంధ్రప్రదేశ్ యాదవుల ఉన్నతి కోసం, కార్పొరేషన్ ద్వారా లక్షలాదిమందిగా ఉన్నటువంటి యాదవ పేదలకు అండగా నిలవడం కోసం కృషి చేయాలని కోరారు. రాజకీయ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ సంఘాల మద్దతుతో అఖిల భారత యాదవ్ మహా సంఘం మీతో పాటు నడుస్తుందని తెలియజేశారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## యురేకా సైన్స్ ఎక్స్పోలో గిద్దలూరు విద్యార్థుల ప్రతిభ



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 2):

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడిన యురేకా సైన్స్ ఎక్స్పోలో గిద్దలూరు కు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. జిల్లాస్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో స్ప్రింగ్ బోర్డు అకాడమి విద్యార్థులు కె. మేఘన , ఎం. హర్షిత , కె. కీర్తి ప్రథమ స్థానాన్ని సాధించారు. అరుణోదయ పాఠశాలకు చెందిన టి. హిమబిందు, సయ్యద్ ఆర్సియా ద్వితీయ స్థానాన్ని సాధించారు.'పర్యావరణము- సుస్థిరాభివృద్ధి ' అనే విభాగంలో స్ప్రింగ్ బోర్డు అకాడమి కి చెందిన అస్మ తభసుమ్ ప్రథమ స్థానాన్ని పొందారు. మూఢ నమ్మకాలు- శాస్త్రీయ దృక్పథం అనే విభాగంలో సూర్య విద్యానికేతన్ కు చెందిన జె. సాయి మనోజ్ యాదవ్ ప్రథమ స్థానాన్ని సాధించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలోని 51 ఏ (హెచ్) ఆర్టికల్ ప్రకారం ప్రతి పౌరుడు సైంటిఫిక్ టెంపర్ ను, మానవ వాదాన్ని, సంస్కరణ అభిలాషను ,ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఇది మనందరికీ శిరోధార్యం అన్నారు. రాజ్యాంగపు విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కూల్ డ్రింక్స్ మానేద్దాం... సహజ పానియాలు తాగుదాం. అని పిలుపునిచ్చారు.కూల్ డ్రింక్స్ లోపోషక విలువలు ఉండవని, వీటిలోని క్యాలరీలు స్థూల కాయానికి దారితీస్తాయన్నారు. సహజ పానీయాలు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. నిమ్మరసం, కొబ్బరినీళ్లు, షర్బతు, రాగి గంజి, పుచ్చకాయ, సపోటా, బొప్పాయి మొదలైన పండ్ల రసాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు.జన విజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ అంటే రసాయనాలు, పరిశోధనలే కాదు. సువిశాలమైన సమాజము. మన చుట్టూ ఉన్న అనేక సమస్యలకు సైన్స్ తోనే పరిష్కారము లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.ప్రైవేట్ పాఠశాలల మాజీ అధ్యక్షులు కె.రామిరెడ్డి, సూర్య విద్యా నికేతన్ కరస్పాండెంట్ డి.జి.బ్రహ్మానంద రెడ్డి, అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ జింకా చంద్రశేఖర్, స్ప్రింగ్ బోర్డ్ అకాడమి డైరెక్టర్ పి.మని చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చిన సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి



అగ్ని న్యూస్,పుల్లలచెరువు (ఏప్రిల్ 2): మండలం లోని చాపలమడుగు పంచాయతీ లోని కొత్తపల్లి గ్రామంలో తాగునీటికి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలం కావటంతో వర్షాలు కురవక బోర్లు ఒట్టిపోవడంతో గ్రామస్థులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో తాగునీటికి గ్రామస్థులు పడుతున్న ఇబ్బందిని తెలుసుకున్న సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సర్పంచ్ సత్యనారాయణరెడ్డి ,బుధవారం సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి బోరు వేయించారు. బోరు వేయించినందుకు గ్రామస్థులు ఎమ్మెల్యే తాటిపర్తి. చంద్రశేఖర్, సర్పంచుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ తో ఎమ్మెల్యే దామచర్ల బేటీ



అగ్ని న్యూస్, ఒంగోలు (ఏప్రిల్2): రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో రాష్ట్ర మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య బేటీ అయ్యారు. కనిగిరి లో రిలయన్స్ బయోగ్యాస్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో బుధవారం రాష్ట్ర మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య మర్యాద పూర్వకంగా కలిశారు. కొండేపి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో పలు సమస్యలు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంగమేశ్వరం ప్రాజెక్ట్, పలు సమస్యలు వివరించారు. సానుకులంగా స్పందించిన మంత్రి లోకేష్ కొండేపి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరిస్తామని దామచర్ల కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాలా వీరాంజనేయ స్వామి,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాలాజీ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే




అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 2): పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. యూకేజీని పూర్తిచేసుకుని ఫస్ట్ క్లాస్ లోకి వెళ్లబోతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ బి ప్రకాశరావు ప్రారంభించారు. ప్రిన్సిపల్ మస్తాన్ వలి పర్యవేక్షణలో విద్యార్థులు వారు ఏమేం నేర్చుకున్నారు, వారి తల్లిదండ్రుల ముందు వ్యక్తపరచి, తల్లిదండ్రుల చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం చేయించడం జరిగింది. ఈ వేడుకలకు హాజరైన తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతి పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ మస్తాన్ వలి మాట్లాడుతూ చిన్నారులకు ఫస్ట్ క్లాస్ కు వెళ్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మత్తు పదార్థాలు వినియోగం అరికట్టేందుకు చర్యలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 2): మత్తు పదార్థాలు,నిషేధిత శీతల పానీయాల విక్రయాన్ని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సీఐ సిహెచ్ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీస్ శాఖ, రెవెన్యూ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ,ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సమావేశం సందర్భంగా ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందన్నారు.ముఖ్యంగా యువత ఇందులో చిక్కుకుని వారి భవిష్యత్తును పాడుచేసు కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో పలువురు అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఇటీవల యర్రగొండపాలెం మండలంలో అక్రమ మత్తు పదార్థాలు,నిషేధిత శీతల  పానీయాల విక్రయాలు జరుగుతున్న సమాచారం అందిందని, వీటిని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు వివరించారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి మత్తు పదార్థాలను విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ మత్తు పదార్థాల విక్రయాల గురించి,ఎవరైనా సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.సమాజం నుండి మత్తు వ్యసనాన్ని నిర్మూలించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమస్యను సమర్థంగా ఎదుర్కోవడానికి రెవెన్యూ, పోలీసు,ఎక్సైజ్,వైద్య ఆరోగ్య శాఖల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కమిటీ అక్రమ దందాలను పసిగట్టే విధంగా విచారణలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.అంతేకాక మండలంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో విఘా దళాలను ఏర్పాటు చేసి  నిత్యం పరిశీలన జరిపేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.విద్యాసంస్థల సమీపాల్లోనూ ప్రత్యేక నిఘా ఉంచి యువతను మత్తు పదార్థాల వలలో పడకుండా రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహశిల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడు, ఎస్సై పి చౌడయ్య,ఫారెస్ట్ అధికారి ఫకృద్దిన్,ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గురుకుల కళాశాల ఉత్తమ ప్రిన్సిపాల్ గా చాముండేశ్వరి

అగ్ని న్యూస్,కంభం (ఏప్రిల్ 2):  కంభం పట్టణం లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.చాముండేశ్వరికి, గురుకుల విద్యా సొసైటీ బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డును ప్రకటించింది. 2024-25 వార్షిక విద్యా సంవత్సరంలో గురుకులం నిర్వహణ,విద్యార్థుల ఉత్తమ ఫలితాలు, అత్యున్నత విద్యా ప్రమాణాల ఆధారంగా ఆమెను బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు సొసైటీ ఓక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఎంఈవోలు, సిఆర్పీలు, గురుకులం ఉపాధ్యాయులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రైతు వారి రిజిస్ట్రేషన్ లు వేగవంతం చేయాలి : రమేష్ బాబు



అగ్ని న్యూస్,సంతనూతలపాడు, (ఏప్రిల్ 2): రైతు వారి రిజిస్ట్రేషన్ లు వేగవంతం చేయాలని ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి రమేష్ బాబు అన్నారు.మంగళవారంసంతనూతలపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నందు సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ రైతు వారి రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు. భూ యజమానులు, భూ రికార్డులు సరిగా ఉన్న రైతులను గుర్తించి, ఇనాం భూములు, డీకే పట్టా కలిగిన వారికి కూడా వెంటనే రైతు వారి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని తెలిపారు. పీఎం కిసాన్ సంబంధించిన ఈ కేవైసీ, రైతు స్వతహాగా చేసుకున్న రిజిస్ట్రేషన్లు పరిశీలించి వాటిని కూడా పూర్తి చేయాలని తెలియజేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు ఎంత అవసరత ఉన్నదో విషయంపై గ్రామ వ్యవసాయ సహాయకులుతో చర్చించారు. రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి పచ్చిరొట్ట పైరులైన జనుము, జీలుగ, పిల్లిపెసరను గ్రామాల వారిగా ఎన్ని క్వింటాలు అవసరత ఉన్నదో త్వరగా తెలపాలని తెలియజేశారు. త్వరలో జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనములను 50 శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. పంటకోత ప్రయోగాలు సకాలంలో జాగ్రత్తగా నిర్వహించి, సకాలంలో ఫారం -1 ఫారం-2 లను త్వరగా సంబంధిత కార్యాలయాలకు చేర్చవలెనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల వ్యవసాయాధికారులు పి పావని, డి వి భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్ వెంకటరావు, కెవి సుబ్బారెడ్డి, పి వెంకటేశ్వర్లు, జి శివజ్యోతి,ఊగ్ గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## 150 లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం



అగ్ని న్యూస్, గిద్దలూరు(ఏప్రిల్ 2): గిద్దలూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఓబులాపురం తండాకు ఉత్తర దిక్కున రెండు కిలోమీటర్లు దూరంలో గల అటవీ ప్రాంతంలో ఒక నాటు సారా బట్టి ని గుర్తించారు. 150 లీటర్ల బెల్లపు ఊట ను, బట్టి సామాగ్రిని ధ్వంసం చేసి కేసు నమోదు చేసి, నాటు సారా బట్టి పెట్టిన వారి కొరకు విచారణ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ దాడుల్లో గిద్దలూరు ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.జయరావు, హెడ్ కానిస్టేబుల్ యూసఫ్ షరీఫ్ కానిస్టేబుల్ శ్రీపతి, హరిబాబు, అసదుల్లా పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీ లక్ష్మీ మాధవ స్వామి కళ్యాణం

అగ్ని న్యూస్, కంభం (ఏప్రిల్ 2): మండలం లోని తురిమెళ్ళ గ్రామంలో బుధవారం శ్రీలక్ష్మీ మాధవ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు నంద్యాల శ్రీనివాసాచార్యులు వేదమంత్రాల నడుమ కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో దేవస్థానం చైర్మన్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, సర్పంచి మాద సుభద్ర ,మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి , పత్తి శ్రీరామానంద తీర్థ స్వామి, బాలకృష్ణ స్వామి,మాజీ ఉప సర్పంచ్ చేగిరెడ్డి గురువారెడ్డి, విశ్రాంత అధ్యాపకులు గల్లా గోవిందయ్య, విశ్రాంత ఎండీఓ సంగతాల నాగేశ్వరరావు,విశ్రాంత ఇంజనీర్  కోళ్ల రంగసాయి, మాద నాగేశ్వరరావు, తోట చంద్రయ్య,దేవస్థానం ధర్మకర్తలు, దేవస్థానం డైరెక్టర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పుల్లల చెరువు ను కరువు మండలం గ ప్రకటించడం పట్ల హర్షం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (ఏప్రిల్ 2): రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి పవన్ కళ్యాణ్, ఇటీవల పుల్లల చెరువు మండలాన్ని కరువు పీడిత మండలంగా ప్రకటించించడం పట్ల మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాడేపల్లిలో బుధవారం రాష్ట్ర ఉపాధి హామీ పథకం కమీషనర్ అండ్ డైరెక్టర్ కృష్ణ తేజ ను పుల్లలచెరువు మండల జనసేన కన్వీనర్ కొతారి అచ్చయ్య, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి ఎనుముల నాగేశ్వరావు కలిసి పుల్లలచెరువు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినందుకు అభినందనలు తెలిపారు.అనంతరం  ఉపాధి హామీ కూలీలకు, అదనపు పని దినాలు కల్పించి పేదలను ఆదుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. రైతులకు సాయం అందించాలని, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరామని తెలిపారు. అన్ని విధాలా ఆదుకుంటామని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు?

## – కొత్త పన్ను విధానం మీకు లాభమా?

(అగ్ని ప్రతినిధి, విజయవాడ) కొత్త ఆర్థిక సంవత్సరం 2025–26 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైంది.మంగళ వారం నుంచే కొత్త ఆదాయపు పన్ను విధానం (న్యూ ట్యాక్స్ రిజీమ్) మరియు పాత ఆదాయపు పన్ను విధానం (ఓల్డ్ ట్యాక్స్ రిజీమ్)లో బడ్జెట్ 2025లో చేసిన మార్పులు అమల్లోకి వచ్చాయి.

ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్నును రద్దు చేసిన విషయం తెలిసిందే. అదే సమయంలో, పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఇప్పుడు పాత పన్ను విధానం మంచిదా లేక కొత్త పన్ను విధానం మంచిదా అనే ప్రశ్న తలెత్తుతోంది. అలాగే, కొత్త పన్ను విధా నంలో ఏ విధంగా పన్ను ఆదా చేయవచ్చు.. పన్ను చెల్లింపుదారులకు ఎంత మొత్తం ప్రయోజనం చేకూ రనుంది అనే విషయాలను ఇక్కడ వివరంగా తెలుసు కుందాం...

కొత్త పన్ను విధానం ప్రకారం,రూ. 4 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఎలాంటి పన్ను ఉండదు. రూ. 4,00,001 నుంచి రూ. 8,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 5 శాతం పన్ను వర్తిస్తుంది.

రూ. 8,00,001 నుంచి రూ. 12,00,000 వరకు ఆదాయం ఉన్నవారు 10 శాతం పన్ను చెల్లించాలి.

రూ. 12,00,001 నుంచి రూ. 16,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 15 శాతం, రూ. 16,00,001 నుంచి రూ. 20,00,000 వరకు ఆదాయం ఉన్న వారికి 20 శాతం చెల్లించవలసి ఉంటుంది...

రూ. 20,00,001 నుంచి రూ. 24,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 25 శాతం , రూ. 24,00,001 కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారికి 30 శాతం పన్ను వర్తిస్తుంది.

# మాజి ఎమ్మెల్యే అన్నాను మర్యాద పూర్వకంగా కలిసిన తాతిరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 2): పట్టణం లోని జవహర్ నగర్ కాలనీలో ఉన్న వైస్సార్సీపీ కార్యాలయం నందు మార్కాపురం నియోజకవర్గ ఎంప్లాయిస్ మరియు పెన్షనర్ల విభాగ నూతన అధ్యక్షులుగా నియమితులైన తాతిరెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ని మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఆయన పలువురు విశ్రాంత ఉద్యోగులతో కలిసి అన్నా రాంబాబు ను దుశ్శాలువ,పూలమాలతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ ఎంప్లాయిస్,పెన్షనర్ల న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తామని, విశ్రాంత ఉద్యోగులకు మీ మద్దతు ఉండాలని ఆకాంక్షించారు.



# వక్ఫ్ బిల్లుని వ్యతిరేకించడం అంటే భూకబ్జా దారులను వెనకేసుకు రావడమే



**– రాష్ట్ర బీజేపీ నాయకులు డాక్టర్ ఏలూరి**

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

వక్ఫ్ సవరణ బిల్లు గురించి విపక్ష పార్టీలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ బిల్లుని వ్యతిరేకించే పార్టీలు బిల్లులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు.. విపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి, వారి మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదని అన్నారు. ఈ బిల్లు తీసుకురాకపోతే, సాధారణ ప్రజల నివాస స్థలాలను కూడా వక్ఫ్ ఆస్తిగా చూపించే ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డుల్లో అవినీతి ఎక్కువగా ఉందని.. ఈ బిల్లుని వ్యతిరేకించడమంటే భూకబ్జాదారులను వెనకేసుకురావడమే అన్నరాయన.. మరోవైపు పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను ఉపయోంచి వారి ఉన్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారన్న ఆయన.. వీలైనంత త్వరగా ఈ బిల్లు కార్యరూపం దాల్చి పేద ముస్లింలకు మేలు జరగాలని వారు కోరుకుంటున్నారని వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా టోల్ చార్జీల పెంపు..!




(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఏఐ) దేశంలోని జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్వేల టోల్ ఛార్జీలపై సగటున 4 నుంచి 5 శాతం వరకు పెంచింది. దేశవ్యాప్తంగా సవరించిన టోల్ ఛార్జీలు మంగళవారం(ఏప్రిల్ 1) నుంచి అమల్లోకి వచ్చాయని హైవే మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు జాతీయ మీడియాకు తెలిపారు. ప్రతి ఏటా సమీక్షలో భాగంగా పెంపు ప్రక్రియను చేపడుతున్నట్టు ఎన్హెచ్ఏఐ పేర్కొంది.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)